క్లుప్తంగా

కుంకుమార్చనలు



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జలుమూరు: లింగాలవలస పంచాయతీ పరిధి హరికృష్ణమ్మపేటలో గల కోదండ రామ స్వామి ఆలయ 13వ వార్షికోత్సవం, శ్రీరామ నవమి పురస్కరించుకొని బుధవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు అక్కాజ్యోష్యుల రమేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బూర్జ: మండలంలోని కొల్లివలసలో గల కేజీబీవీలో 2022–23 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.గాయత్రి బుధవారం తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం, ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదివిన బాలికలై ఉండాలన్నారు. అడ్మిషన్ కోసం విద్యార్థిని ఆధార్ కార్డు, తల్లి, తండ్రి ఆధార్ కార్డు, తల్లిదండ్రులు లేకపోతే సంరక్షకుల ఆధార్ కార్డు, విద్యార్థిని పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు 3, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, పూర్వ పాఠశాలలో చదివిన స్టడీ సర్టిఫికెట్, పనిచేస్తున్న మొబైల్ నంబర్ ఉండాలన్నారు.

యాంత్రీకరణతో అధిక దిగుబడులు



యాంత్రీకరణ పద్ధతులను వివరిస్తున్న సమన్వయకర్త లావణ్య

సరుబుజ్జిలి: మారిన వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా అధిక దిగుబడులు సాధించాలంటే యాంత్రీకరణ పద్ధతుల్లో సాగుచేయాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త అత్తులూరి లావణ్య తెలిపారు. మండలంలోని పురుషోత్తపురం, అలమాజీపేట, ఫకీర్‌మసాహెబ్‌పేట గ్రామాల్లో పెట్టీకమ్ సీడ్‌డ్రిల్ విధానంపై రైతులకు బుధవారం క్షేత్రసాయిలో అవగాహన కల్పించారు. ఈ విధానంలో సాగు చేయడం వల్ల కాలంతోపాటు, కూలీ ఖర్చు ఆదా అవుతుందన్నారు. పలువురు రైతులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ రికవరీలు వేగవంతం



మాట్లాడుతున్న జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజ్

సారవకోట: మండలంలో ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన సోషల్ ఆడిట్ రికవరీలు వేగవంతం చేయాలని జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజ్ సూచించారు. మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో రికవరీ వసూలుపై బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 14 సోషల్ ఆడిట్లు జరిగాయని, రూ.1.68 లక్షలు రికవరీ చేయాల్సి ఉందన్నారు. ఒక్కరి నుంచే సుమారు రూ.లక్ష వరకు రావల్సి ఉందని, సంబంధిత వ్యక్తికి నోట్ పెట్టాలని సూచించారు. ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, ఏపీఓ సత్యమూర్తి, ఈసీ వెంకటరమణ ఉన్నారు.


ప్రజల వద్దకే వైద్య సేవలు



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ప్రవల్లిక

ఎల్.ఎన్.పేట: ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు అందజేయటం జరుగుతుందని లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ ప్రవల్లిక అన్నారు. మండలంలోని శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. బీపీ, సుగర్ వంటి దీర్ఘకాలిక రోగులకు నెల రోజులకు సరిపడే మందులు అందజేశామన్నారు. అత్యవసర సమయాల్లో గ్రామాల్లోని ఆశ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి వైద్యసేవలను పొందాలని అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చలో ఢిల్లీ జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పొందూరు: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. పొందూరులో బుధవారంవాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. రాజ్యలక్ష్మి పోల్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పేడాడ అప్పలనాయుడు, ఇండేన్ గ్యాస్ వర్కర్స్ పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక ఆసరా



జలుమూరు: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: డ్వాక్రా సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఆసరా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

జలుమూరు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారిపేరిట అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, జగనన్న కాలనీలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు పంచాయతీ పరిధి నామాలపేట వద్ద ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన మూడో విడత ఆసరా కార్యక్రమంలో మహిళలకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంతం టీడీపీ హయంలో నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. జగనన్న సారథ్యంలో విశాఖను రాజధాని చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. పొదుపు సంఘ సభ్యులకు మాయమాటలు చెప్పి రుణాలు మాఫీ చేస్తామని అప్పుల్లో ముంచేసిన చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జనం గుండెలో



సరుబుజ్జిలి: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

జగన్ ఉన్నారని ఇది తెలిసి చంద్రబాబు మతిలేని మాటలు ఆడుతున్నారన్నారు. మండలంలోని 1093 సంఘాల్లోని 11,411 మంది సభ్యులకు రూ.7.020 కోట్లు చెక్కును అందించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పిరియా విజయ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, డీఆర్‌డీఏ పీబా విద్యాసాగర్, గృహసారథుల రీజనల్ కో ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు, సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాజప్పలనాయుడు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పిట్ట వన జాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళలకు అండగా వైఎస్సార్ ఆసరా

హిరమండలం: మహిళలకు అండగా వైఎస్సార్ వైఎస్సార్ ఆసరా పథకం నిలుస్తోందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం –1 ఆవరణంలో ఆసరా మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సీఎం జగన్ మోహన్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. మండలంలోని డ్వాక్రా గ్రూపుల సభ్యులందరికీ ప్రభుత్వం మంజూరుచేసిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళల ఆర్థిక ప్రగతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మండలంలోని మొత్తం 791 డ్వాక్రా సంఘాల్లోని 8,577 మంది సభ్యులకు రూ.4.19 కోట్లు అందుతుందన్నారు. థాంక్యూ సీఎం జగనన్న అని మహిళలు నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ బి.శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్, డీపీఎం ఆర్.వి.రమణమూర్తి, ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి, ఎంఈఓ కె.రాంబాబు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.వి. సురేష్ సర్పంచ్‌లు డి.సుందరమ్మ, ఎందవ విజయలక్ష్మి, ఎం.చిన్నయ్య, వి.చిరంజీవులు, వి.బాలరాజు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆసరాతో ఆనందం..

సరుబుజ్జిలి: వైఎస్సార్ ఆసరాతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వైకేపీ ఏపీఎం కలమ కుమారి పాండ్యన్ తెలిపారు. మూడో విడత ఆసరా సంబరాల్లో భాగంగా మండలంలోని పాలవలస గ్రామంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, ర్యాలీలు చేశారు. మొత్తం 19 మహిళా సంఘాలకు రూ.43,04,560 జమ చేసినట్లు తెలిపారు. సీసీ రోజాలత, వీఓఏ పాల్గొన్నారు.

పరామర్శ..



గోవిందరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు

నరసన్నపేట: మండలంలోని నడగాం గ్రామానికి చెందిన ఆరసవల్లి పాలక మండలి సభ్యుడు లుకలాపు గోవిందరావు కుటుంబాన్ని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ బుధవారం పరామర్శించారు. గోవిందరావు తల్లి కేశమ్మ ఇటీవల అనారోగ్యంతో నడగాంలో మృతి చెందారు. గోవిందరావు సోదరులు శ్రీనివాసరావు, నందికేశ్వరరావు, రామకృష్ణ, లక్ష్మునాయుడులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు సురంగి మోహన్‌రావు, చింతు రామారావు, బార్ల వేణు గోపాలరావు, పోలాకి నర్సింహమూర్తి, ఎం.కృష్ణ తదితరులు ఉన్నారు.

వేలంపాట ఖరారు

కొత్తూరు: కొత్తూరు పంచాయతీలోని మార్కెట్ ఆశీల వేలం పాట బుధవారం సర్పంచ్ పడాల కృష్ణవేణి అధ్యతన ఈఓపీఆర్డీ కృష్ణారావు గ్రామ సచివాలయంలో నిర్వహించారు. వేలంలో 51 మంది పాటదారులు పాల్గొన్నారు. కూనిబిల్లి అన్నపూర్ణ అందరికంటే ఎక్కువగా రూ.96 వేలకు వేలం పాట పడటంతో ఖరారు చేసినట్లు ఈఓపీఆర్డీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బట్టు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్రానికి ఆస్తి

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పోలాకి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్రానికి ఆస్తి అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ఈ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఫేర్‌వెల్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి అనునిత్యం సహకరిస్తున్న ఎమ్మెల్యేకు పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ సభ్యులు సన్మానించారు. విద్యార్థుల నృత్యాలను ఎమ్మెల్యే తిలకించారు. హెచ్‌ఎం వాసుదేవరావు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ ఆరంగి మురళి, స్త్రీవైద్య నిపుణుడు దానేటి శ్రీధర్ పాల్గొని విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం జయ కృష్ణంరాజు, నరసన్నపేట మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు సీర లక్ష్మీనారాయణ, నీలంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం డి.లక్ష్మీనర్సింహం మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, సీఎంసీ చైర్మన్ రమేష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అగతమూడి నాగేశ్వరరావు, రంజిత్ పాల్గొన్నారు.

ఘన సన్మానం..



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న వీఆర్వోల సంఘం సభ్యులు

పోలాకి: జిల్లా రెవెన్యూ సర్వీసుల సంఘం అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పోలాకి తహసీల్దార్ శ్రీరాములు, నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా వీఆర్వోల సంఘం తరఫున ఆ సంఘ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. పోలాకి రెవెన్యూ కార్యాలయంలో మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు బోర జగన్నాథం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యవర్గంలో డీటీ శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ శ్రీనివాసులుకు కూడా చోటదక్కటంతో చక్కని నాయకత్వానికి గుర్తింపు నిచ్చినట్లు అయిందని వీఆర్వోల సంఘ రాష్ట్ర నాయకుడు ప్రగడ వేణుగోపాలస్వామి అన్నారు. రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వేతనదారులందరికీ ఉపాధి కల్పించాలి

పోలాకి: ఉపాధి హామీ పథకంపై ఆధారపడి ఉన్న మండలంలోని వేతనదారులందరికీ ఈ వేసవిలో పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ, ఉపాధి సిబ్బందితో ఆయన మాట్లాడి పనులు, ప్రతిపాదనల వివరాలు తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు, రైతులు సూచనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు చెప్పారు. పనుల్లో నాణ్యత పెంచి, వేతనదారులకు గరిష్ట వేతనం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరరావు వివరించారు.

వైఎస్సార్ యంత్రసేవ సద్వినియోగం చేసుకోండి



ట్రాక్టర్ అందజేస్తున్న ఏఓ, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్

నరసన్నపేట: రైతుల మేలు కోరి ప్రభుత్వం వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని అమలు చేస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కె.సునీత తెలిపారు. ఈ పథకం అమలులో భాగంగా రెండో విడతలో ఆరు యూనిట్లు వచ్చాయన్నారు. యంత్ర సేవా పథకంలో మంజూరైన ట్రాక్టర్‌ను లింగాలపాడు రైతు సంఘానికి (గ్రూపు) బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో 24 సచివాలయాలకు ఒక్కో యూనిట్ మంజూరైందన్నారు. వీటిల్లో 18 యూనిట్లు మొదటి విడతలో రైతు సంఘాల ప్రతినిధులు తీసుకున్నారని, రెండో విడతలో ఆరు వచ్చాయన్నారు. ఒక్కో యూనిట్ ఖరీదు రూ.15 లక్షలు కాగా.. దీంట్లో 40 శాతం సబ్సిడీ ఉంటుందని, 10 శాతం రైతు వాటా, మిగిలిన మొత్తం బ్యాంకు లోన్ అని వివరించారు. రైతు సంఘాలకు ఈ పథకంలో డీసీసీబీ అధికంగా రుణాలు ఇస్తుందన్నారు. యారబాడు సర్పంచ్ యాబాజి రమేష్, నరసన్నపేట డీసీసీబీ బ్రాంచ్ ఫీల్డ్‌అసిస్టెంట్ అక్కయ్యరాజు పాల్గొన్నారు.

సమష్టి కృషితో పోలియో నిర్మూలన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆమదాలవలస రూరల్: సమష్టి కృషితో పోలియో మహమ్మారిని తరిమేద్దామని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో చిట్టివలస గ్రామంలో ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండో రోజు బుధవారం సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర, పోలియో నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కరోనా సమయంలో సేవా సంస్థలు చేసిన కృషిని కొనియాడారు. గ్రామంలో పోలియో నిర్మూలన కోసం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీఓ జలుమూరు రవిబాబు, రోటరీ క్లబ్ పోలియో చైర్‌పర్సన్ పల్లి తేజలక్ష్మి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు



నరసన్నపేట: ప్రభుత్వ ఉన్నత జూనియర్ కళాశాల వద్ద విక్టరీ సింబల్ చూపుతున్న విద్యార్థులు



సారవకోట: సారవకోట ప్రభుత్వ కళాశాలలో పరీక్ష రాసిన విద్యార్థులు

నరసన్నపేట/సారవకోట: ఇంటర్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలు మంగళవారం ప్రథమ, బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పూర్తయ్యాయి. నరసన్నపేట, సారవకోట మండలాల విద్యార్థులు పరీక్షలను ఎలా రాశారో చర్చించుకున్నారు.

సంక్షిప్తంగా

ఉత్సవమూర్తుల వితరణ



ఉత్సవమూర్తులను అందజేస్తున్న దృశ్యం

పాతపట్నం: స్థానిక భగవాన్ సత్యసాయి బాబా సేవా సమితికి సీతారామలక్ష్మణ, ఆంజనేయ స్వాముల ఉత్సవమూర్తిలను పాతపట్నానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు, జోనల్ కన్వీనర్ రమణమూర్తి, పోతల చిన్నారావు, గేదెల బాలకృష్ణ, గొర్లె రూప్సీ వితరణ చేశారు. బాబా సమితి కన్వీనర్ నాగులపల్లి శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, జి.సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

ఆమదాలవలస: ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి చింతాడలో ప్రతీ శనివారం నిర్వహించే వారపు సంతలో ఆశీల వసూలుకు బహిరంగ వేలంపాట బుధవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ కె.అప్పలనాయుడు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. సుమారు గంట సమయం అధికారులు వేచి ఉన్నా.. పాటదారులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో వేలంపాటను వాయిదా వేశారు. తదుపరి వేలంపాట తేదీ, సమయాన్ని మళ్లీ ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

31వ తేదీకి వాయిదా..

పొందూరు: పొందూరు పంచాయతీలో బుధవారం జరగాల్సిన వేలంపాట ఈ నెల 31కి వాయిదా వేశామని పంచాయతీ కార్యదర్శి ఎస్.రమేష్ తెలిపారు. ఆ రోజు 10 గంటలకు పంచాయతీ కార్యాలయంలో మార్కెట్, కబేళా, కారుస్టాండ్‌లకు వేలం వేయనున్నామన్నారు. ఆసక్తి ఉన్న వేలంపాటలో పాల్గొనాలని కోరారు.


పొదుపు సంఘాలకు రుణాలు అందజేయాలి

నరసన్నపేట: పాత, కొత్త స్వయం శక్తి సంఘాలకు రుణాలు అందజేయాలని ఎల్‌డీఎం హరిప్రసాద్ అన్నారు. నరసన్నపేట వెలుగు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గస్థాయి బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఎల్‌డీఎం మాట్లాడుతూ రుణాలు తీర్చలేదనే కారణాలతో లింకేజీ రుణాలు నిలిపివేయడం సరికాదన్నారు. రుణాలు తీర్చని గ్రూపుల సమాచారాన్ని సంబంధిత వెలుగు సీసీలు, ఇతర సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లి వసూలు చేయాలన్నారు. క్రాప్ లోన్లు ప్రతి రైతుకీ ఇవ్వాలన్నారు. కౌలు రైతుల గ్రూపులకు రుణాలు ఇవ్వాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సకాలంలో గ్రౌండ్ చేయాలని బ్యాంకర్లకు కోరారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

74 మందికి నేత్ర పరీక్షలు

కొత్తూరు: మండలంలోని ఆకులతంపర, ఆకులతంపర కాలనీల్లో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాలను సర్పంచ్ నాగళ్ల అప్పన్న బుధవారం ప్రారంభించారు. 74 మంది అవ్వాతాతలకు కంటి పరీక్షలను స్థానిక ఆప్తామిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య నిర్వహించారు. ఆరుగురుని కంటి ఆపరేషన్లకు గుర్తించారు. 34 మందికి ఇతర కంటి జబ్బులు ఉన్నందున వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. వీరికి శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందజేస్తామన్నారు. మరో 34 మందికి సాధారణ జబ్బులు ఉన్నట్లు గుర్తించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది హైమావతి, శంకరరావు, సాయిపల్లవి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సెంచూరియన్ విద్యార్థులు

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెం గ్రామ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పర్లాకిమిడిలోని సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ సీనియర్ విద్యార్థులు బుధవారం అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని, పెడ, గత్తం, చెరువు మట్టి వంటివి ఉపయోగించడం వల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన

హిరమండలం: మొక్కల పెంపకంపై అవగాహన అవసరమని ఎస్టీఓ రవికుమార్ అన్నారు. మండలంలోని అక్కరాపల్లి గ్రామంలోని ఉద్యాన వన (హార్టీ కల్చర్) రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రైతులకు ఆధునిక సాగుపై అవగాహన కల్పించారు. విత్తనాల ఎంపిక, పంటలకు నష్టం కల్పిస్తున్న చీడపీడల నివారణ, మార్కెటింగ్ వంటి అంశాలను వివరించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొళ్ల నాగేశ్వరావు, వీహెచ్ఏ తిరుపతిరావు రైతులు పాల్గొన్నారు.

ఖైదీలకు రక్త పరీక్షలు

పాతపట్నం: పాతపట్నం సబ్‌జైల్‌లో శ్రీకాకుళం జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, స్వాతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు ఎయిడ్స్ నివారణపై తీసుకోవాల్సి జాగ్రత్తలపై బుధవారం అవగాహన కల్పించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి(ఎయిడ్స్, టీబీ, లెప్రసీ) ఎన్.అనురాధ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె.ఉమామహేశ్వరరావు, ఐసీటీసీ కౌన్సెలర్ జి.బాబూరావు, స్వాతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఎస్.మేనక, టీబీ సూపర్‌వైజర్ చిరంజీవి, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

లెప్రసీపై అప్రమత్తం

ఆమదాలవలస: లెప్రసీపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పారామెడికల్ అధికారి టి.సాంబమూర్తి సూచించారు. ఆమదాలవలస పట్టణంలోని 6 సచివాలయాల పరిధిలో గల లెప్రసీ అనుమానితులకు బుధవారం మోనింగివారి వీధి పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. పలువురికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

కొత్తూరు: ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న ప్రజలను కోరారు. గిరిజన కులాల జాబితాలో వాల్మీకి, బోయ కులస్తులను చేర్పించేందుకు తీసుకున్న నిర్ణయానికి నిరసనగా బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బంద్ జయప్రదయం చేయాలని మండలంలో గొట్టిపల్లి, దొండమానుగూడతో పాటు పలు గిరిజన గ్రామాల్లో ప్రచారం చేశారు. పలువురు గిరిజన నేతలు పాల్గొన్నారు.